# ప్రగతి పథంలో గణపవరం

- పట్టణాలకు ధీటుగా సకల సౌలత్‌లు
- కోట్ల రూపాయలతో అభివృద్ధి పనులు

కోదాడ రూరల్, అక్టోబర్ 7 : పల్లెలే దేశానికి పట్టుకొమ్మలన్న నానుడిని నిజం చేస్తూ సీఎం కేసీఆర్ కోట్ల రూపాయాల నిధుల మంజూరుతో ప్రస్తుతం పట్టణాలకు ధీటుగా అభివృద్ధి చెందుతున్నాయి. కోదాడ మండలంలోని గణపవరం గ్రామం ఒకప్పుడు అభివృద్ధి ఆమడ దూరంలో ఉండేది. ఎవరైనా చనిపోతే దహన సంస్కారాలకు ప్రజలు నానా కష్టాలు పడేవారు. ప్రస్తుతం బీఆర్ఎస్ ప్రభుత్వ పాలనలో గ్రామం అన్ని రకాలుగా అభివృద్ధి చెందింది. గ్రామానికి పల్లె ప్రకృతి వనం తలమానికంగా నిలుస్తున్నది. ప్రభుత్వం మంజూరు చేసిన ట్రాక్టర్‌తో పంచాయతీ సిబ్బంది ప్రతిరోజూ చెత్తను సేకరించి సెగ్రిగేషన్ షెడ్లకు తరలిస్తున్నారు. ప్రతి వీధిలో సీసీ రోడ్లు, డ్రైనేజీల ఏర్పాటుతో పంచాయతీ జిల్లా స్థాయి ఉత్తమ అవార్డు పొందడంపై గ్రామస్తులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. అభివృద్ధితో పాటుగా గ్రామంలో ప్రతి గడపకూ సీఎం కేసీఆర్ అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు అర్హులందరికీ అందిస్తున్నారు. గ్రామ జనాభా 4,537మంది కాగా 3,472మంది ఓటర్లు ఉన్నారు. ఇంటి పన్ను నూరు శాతం వసులు చేస్తూ పలు పంచాయతీలకు ఆదర్శంగా నిలుస్తున్నది.



గణపవరంలో పల్లె ప్రకృతి వనం

### చేపట్టిన అభివృద్ధి పనులు

- రూ.10లక్షలతో ఎస్సీ కమ్యూనిటీ హాల్ నిర్మాణం
- రూ.2.75లక్షలతో వెటర్నరీ ఆస్పత్రికి మరమ్మతులు
- రూ.1.40 కోట్లతో సీసీ రోడ్డు
- రూ.24.26లక్షలతో సీసీ డ్రైన్ల నిర్మాణం
- రూ.12.60లక్షలతో వైకుంఠధామం నిర్మాణం.
- రూ.3లక్షలతో సెగ్రిగేషన్ షెడ్ నిర్మాణం
- రూ.5లక్షలతో పల్లె ప్రకృతి వనం.
- రూ. 5లక్షలతో ఫార్మేషన్ ఆఫ్ రోడ్స్.
- రూ.10లక్షలతో గ్రామ పంచాయతీ ట్రాక్టర్
- గ్రామంలో 60 కరెంటు పోల్స్, బల్బులు ఏర్పాటు.


వన నర్సరీ

### సంక్షేమం..

- 705మందికి ఆసరా పెన్షన్లు
- 1312 మందికి రైతుబంధు
- 14మందికి రైతు బీమా 70లక్షలు
- 251మందికి రైతు రుణమాఫీ రూ.82,36,573
- 3,145 మందికి స్వయం సహాయక సంఘాలతో రుణాలు రూ.18,36,97,000
- బీసీలకు లక్ష సాయం కింద ఐదుగురికి సాయం
- మైనార్టీలకు సాయం కింద 1ఒక లక్ష
- 232మందికి కేసీఆర్ కిట్లు
- సీఎంఆర్ఎఫ్‌తో 217మందికి రూ.31, 15,900 సాయం

### గ్రామానికి అవార్డు రావడం ఆనందదాయకం



ప్రభుత్వం సమృద్ధిగా నిధుల మంజూరుతో పాటు, అందరి సహాయ, సహకారలతో గ్రామాభివృద్ధిని సాధించడంతో జిల్లా ఉత్తమ పంచాయతీ అవార్డు రావడం ఆనందంగా ఉంది. గ్రామానికి కావాల్సిన అన్ని అవసరాలను సమకూరుస్తున్నాం. గ్రామాభివృద్ధిలో ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యయాదవ్ సహకారం ఎనలేనిది.

– పొట్ట శ్రీవిజయాకిరణ్, సర్పంచ్

### అర్హులందరికీ సంక్షేమ పథకాలు



ప్రభుత్వ సంక్షేమ పథకాలు అర్హులందరికీ అందిస్తున్నాం. వీటితో పాటు ప్రజలకు అవసరమైన అభివృద్ధి పనులు త్వరగా పూర్తి చేసి వారికి అందించాం. గ్రామాభివృద్ధికి అన్ని వర్గాల ప్రజలు తమవంతు సహాయ, సహకారలు అందించాం.

– ఎస్‌కే.మున్వర్‌పాషా, కార్యదర్శి


చిలుకూరు : దూదియాతండా పంచాయతీ భవనాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే మల్లయ్యయాదవ్

## రైతుల ఆర్థికాభివృద్ధే సీఎం కేసీఆర్ లక్ష్యం

**● ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యయాదవ్**

కోదాడ రూరల్, అక్టోబర్ 7 : రైతుల ఆర్థికాభివృద్ధే లక్ష్యంగా సీఎం కేసీఆర్ పాలన సాగిస్తున్నారని ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యయాదవ్ అన్నారు. మండలంలోని తొగర్రాయి శివారులోని విద్యుత్ సబ్‌స్టేషన్‌లో కోటి రూపాయలతో ఏర్పాటు చేసిన 8 ఎంబీఏ పవర్ ట్రాన్స్‌ఫార్మర్ ప్రారంభించి మాట్లాడారు. ఈ ట్రాన్స్‌ఫార్మర్‌తో తొగర్రాయి, రామలక్ష్మిపురం, గణపవరం, బీక్యాతండా, ఎర్రవరం గ్రామాల రైతులకు ఉపయోగకరంగా ఉంటుందన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ చింతా కవితారెడ్డి, సర్పంచులు దొంగల లక్ష్మీనారాయణ, పొట్ట శ్రీవిజయాకిరణ్, ఎంపీటీసీ శంకర్‌శెట్టి కోటేశ్వర్‌రావు, గాయం శ్రీనివాస్‌రెడ్డి, బాలెబోయిన వేలాద్రి, అమరబోయిన శ్రీనివాసయాదవ్, ఏఈ వెంకటకృష్ణ, ఏడీఏ వెంకన్న, ఏఈ శ్రీనివాస్‌రావు, రైతులు పాల్గొన్నారు.

### అభివృద్ధి పనులు ప్రారంభం

చిలుకూరు : గ్రామాల్లో అభివద్ధే ప్రభుత్వ పనితీరుకి నిదర్శమని ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యయాదవ్ అన్నారు. శనివారం ఆయన మండలంలోని దూదియాతండా, శీత్లా తండా, నారాయణపురం గ్రామాల్లో పలు అభివద్ధి పనులను ప్రారంభించారు. అనంతరం మహిళలకు బతుకమ్మ చీరెలు, యువతకు క్రీడా సామగ్రి పంపిణీ చేశారు. అదేవిధంగా శీత్లాతండాలోని పాఠశాలలో మన ఊరు – మన బడి పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా విద్యార్థులకు కొద్దిసేపు పాఠాలు బోధించారు. అదేవిధంగా నారాయణపురం, శీత్లాతండా, దూదియ తండా గ్రామాల్లో బతుకమ్మ చీరెలు, క్రీడా సామగ్రిని అందించారు. కార్యక్రమంలో డీసీసీబీ డైరెక్టర్ కొండా సైదయ్య, జడ్పీ కోఆప్షన్ సభ్యుడు జానిమియా, సొసైటీ చైర్మన్ అల్సకాని జనార్దన్, సర్పంచులు బానోతు నందలాల్, ధీరావత్ మంగమ్మాసైదులు, ఎంపీటీసీ కష్ణచైతన్య, ఎంఆర్ఓ సరిత, ఎంపీడీఓ ఈదయ్య, నాయకులు వాసు, సైదా పాల్గొన్నారు.

### గ్రామ సభలతోనే లబ్ధిదారుల ఎంపిక

కోదాడ : నియోజకవర్గవ్యాప్తంగా గ్రామసభలతోనే దళితబంధు, గృహలక్ష్మి లబ్ధిదారుల ఎంపిక జరుగుతుందని ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యయాదవ్ అన్నారు. ఈ అంశాల్లో లబ్ధిదారులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని పేర్కొన్నారు. క్యాంపు కార్యాలయంలో విలేకరుతో మాట్లాడుతూ ఎలాంటి అపోహాలు నమ్మవద్దని సూచించారు. ఇప్పటికీ దళితబంధుకు ఎంపీడీఓ కార్యాలయంలో, గృహలక్ష్మి పథకానికి తాసీల్దార్ కార్యాలయంలో దరఖాస్తు చేసుకోవచ్చునని తెలిపారు.

## అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో పనిచేయాలి

**● ఎంపీపీ జ్యోతీమధుబాబు**

నడిగూడెం, అక్టోబర్ 7 : అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో పని చేసి మండలాభివృద్ధికి కృషి చేయాలని ఎంపీపీ యాతాకుల జ్యోతీమధుబాబు అన్నారు. మండల పరిషత్ కార్యాలయంలో శనివారం నిర్వహించిన సర్వసభ్య సమావేశంలో పాల్గొని మాట్లాడారు. పంట పొలాలను కాపాడేందుకు ప్రభుత్వం సాగర్ ఎడమ కాల్వకు సాగు నీరు విడుదల చేయడంపై రైతులు సంతోషం వ్యక్తం చేస్తున్నారన్నారు. అధికారులు పంట పొలాలకు సక్రమంగా నీళ్లు అందేలా చూడాలన్నారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ బడేటి వెంకటేశ్వర్లు, ఎంపీడీఓ ఎర్రయ్య, ఎంపీఓ లింగారెడ్డి, ఎంఈఓ సలీం షరీఫ్, సూపరింటెండెంట్ ఇమామ్, వెటర్నరీ డాక్టర్ రవికుమార్, సర్పంచులు పాల్గొన్నారు.


### గ్రామాభివృద్ధికి ప్రతిఒక్కరూ సహకరించాలి

**● సర్పంచ్ నాగలక్ష్మీమల్లేశ్‌యాదవ్**

నడిగూడెం, అక్టోబర్ 7 : గ్రామాభివృద్ధికి ప్రతిఒక్కరూ సహకరించాలని సర్పంచ్ నాగలక్ష్మీమల్లేశ్‌యాదవ్ కోరారు. మండల కేంద్రంలోని 4,8వార్డుల్లో సీసీ రోడ్డు పనులను శనివారం ప్రారంభించి మాట్లాడారు. గ్రామంలో పార్టీలకు అతీతంగా అభివృద్ధి చేస్తున్నామని తెలిపారు. కార్యక్రమంలో వార్డు సభ్యులు మేకల గంగరాజు, ఎలుగూరి అస్మానాగరాజు, అనంతుల మహేశ్, గుండు గోపిచంద్, మామిడి మహేంద్ర, బొమ్మల మహేశ్, సందీప్ పాల్గొన్నారు.

## ఆడబిడ్డల ఆనందం కోసమే బతుకమ్మ చీరెల పంపిణీ

**● ఎంపీపీ యాతాకుల జ్యోతీమధుబాబు**


నడిగూడెం : తెల్లబెల్లిలో బతుకమ్మ చీరెలు పంపిణీ చేస్తున్న ఎంపీపీ యాతాకుల జ్యోతీమధుబాబు

నడిగూడెం, అక్టోబర్ 7 : ఆడబిడ్డల ఆనందం కోసమే ప్రభుత్వం బతుకమ్మ చీరెలు పంపిణీ చేస్తున్నదని ఎంపీపీ యాతాకుల జ్యోతీమధుబాబు అన్నారు. శనివారం ఆమె మండలంలోని తెల్లబెల్లి, చాకిరాల, రత్నవరం గ్రామాల్లో బతుకమ్మ చీరెలు పంపిణీ చేసి మాట్లాడారు. దసరా పండుగను ఆనందోత్సాహాలతో జరుపుకోవాలని ప్రభుత్వం ఆడబిడ్డలకు చీరెలు అందిస్తున్నదన్నారు. నడిగూడెంలో సర్పంచ్ గడ్డం నాగలక్ష్మీమల్లేశ్‌యాదవ్ మహిళలకు బతుకమ్మ చీరెలు పంపిణీ చేశారు. ఆయా కార్యక్రమాల్లో సర్పంచులు దేవబత్తిని వెంకటనర్సయ్య, యాతాకుల వీరస్వామి, పగడాల పద్మాప్రభాకర్‌రెడ్డి, కార్యదర్శులు శ్రీనివాస్, విజయలక్ష్మి, నలమాద నారాయణరావు, వెంకటేశ్వర్లు, మొగలుగాని నాగమణి, భిక్షమల్లు, రామచంద్రయ్య పాల్గొన్నారు.

మోతె : బతుకమ్మ చీరెలు మహిళలకు సారె లాటిందని బోడబండ్లగూడెం సర్పంచ్ సాయికృష్ణ అన్నారు. శనివారం ఆయన గ్రామంలో మహిళలకు బతుకమ్మ చీరెలు పంపిణీ చేసి మాట్లాడారు. కార్యక్రమంలో వార్డు సభ్యులు పాల్గొన్నారు.


ఉద్యోగం సాధించిన అభ్యర్థులను సన్మానిస్తున్న గోల్డెన్ స్పోర్ట్స్ క్లబ్ సభ్యులు

### పోలీస్ ఉద్యోగాలు సాధించిన అభ్యర్థులకు సన్మానం

కోదాడ టౌన్, అక్టోబర్ 7 : పోలీస్, వ్యాయామ ఉపాధ్యాయ ఉద్యోగాల సాధనకు గోల్డెన్ స్పోర్ట్స్ క్లబ్ అండగా ఉంటుందని స్పోర్ట్స్ క్లబ్ వ్యవస్థాపకుడు నామ నర్సింహారావు అన్నారు. గోల్డెన్ స్పోర్ట్స్ క్లబ్ ఆధ్వర్యంలో శిక్షణ పొంది ఉద్యోగాలు సాధించిన అభ్యర్థులకు పట్టణంలోని కేఆర్‌ఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో శనివారం నిర్వహించిన అభినందన కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. కార్యక్రమంలో కేఆర్‌ఆర్ కళాశాల ప్రిన్సిపాల్ నాగు, వేణు, సాయి, శ్రీహరి, మహేశ్, నరేశ్‌రెడ్డి, గోపి పాల్గొన్నారు.

మునగాల : స్థానిక శాఖ గ్రంథాలయంలో చదివి కానిస్టేబుల్ ఉద్యోగాలు సాధించిన అభ్యర్థులను శనివారం ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా గ్రంథాలయ అభివృద్ధి కమిటీ అధ్యక్షుడు నల్లపాటి నాగేశ్వర్‌రావు, గ్రంథాలయ అధికారి దేవబత్తిని లలితాదేవి మాట్లాడుతూ గ్రంథాలయానికి ప్రభుత్వం అందించే పుస్తకాలతో పాటు దాతల సహకారంతో మరిన్ని సమకూరుస్తున్నామని తెలిపారు. కార్యక్రమంలో సర్పంచ్ చింతకాయల ఉపేందర్, పీఏసీఎస్ చైర్మన్ కందిబండ సత్యనారాయణ, నల్లపాటి శ్రీనివాస్, వంగవీటి గురుమూర్తి, అజయ్‌కుమార్, అర్వపల్లి శంకర్, ఓరుగంటి రవి, చిల్లంచర్ల ప్రభాకర్, యుగంధర్‌రెడ్డి, ఉప సర్పంచ్ వెంకయ్య, నర్సింహారావు అనంతు శ్రీను పాల్గొన్నారు.

## ప్రతిఒక్కరూ చేనేత వస్త్రాలను ఆదరించాలి

**● మున్సిపల్ వైస్ చైర్‌పర్సన్ పద్మామధుసూదన్**

కోదాడ టౌన్, అక్టోబర్ 7 : చేనేత వస్త్రాలను ప్రతిఒక్కరూ ఆదరించాలని కోదాడ మున్సిపల్ వైస్ చైర్‌పర్సన్ వెంపటి పద్మామధుసూదన్ కోరారు. పట్టణంలోని వర్తక సంఘ భవనంలో శనివారం ఏర్పాటు చేసిన చేనేత హస్తకళా ప్రదర్శన, అమ్మకాలను ఆమె ప్రారంభించి మాట్లాడారు. ప్రదర్శనలో చేనేత దుస్తులు రకరకాల మోడల్స్‌లో తక్కువ ధరకే లభిస్తున్నాయని తెలిపారు. 15 రోజుల పాటు నిర్వహించే ఈ ప్రదర్శనను ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో నిర్వాహకులు పవన్‌కుమార్, రోజారమణి, పిట్టల భాగ్యమ్మ, మనోజ్ పాల్గొన్నారు.

## విద్యార్థుల సామర్థ్యాల పెంపునకు కృషి చేయాలి : డీఈఓ

మునగాల / హుజూర్‌నగర్ అక్టోబర్ 7 : విద్యార్థుల సామర్థ్యాల పెంపునకు కృషి చేయాలని డీఈఓ అశోక్ అన్నారు. మునగాల మండల కేంద్రంలోని ఎమ్మార్సీ కార్యాలయంలో శనివారం ఆయన రికార్డులు పరిశీలించి, అక్కడే ఉన్న ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు నిర్వహిస్తున్న ఎస్ఏ–1 పరీక్షను పరిశీలించారు. అనంతరం మెనూను పరిశీలించారు. విద్యార్థులకు నాణ్యమైన మెనూ అందించాలన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్య అందుతుందన్నారు. అదేవిధంగా హుజూర్‌నగర్ మండలంలోని మ‌ర్రిగూడెం ప్రాథమిక పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. పాఠశాలలో 31మంది విద్యార్థులకు గాను 30మంది హాజరుపై సంతోషం వ్యక్తంచేశారు.